# జోరుగా ఫామ్ ల్యాండ్ దందా

- నోటీసులు జారీ తో సరిపెడుతున్న అధికారులు
- ప్రభుత్వ అదాయానికి గండి కొట్టిస్తున్న అధికారులు
- అధికారుల తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లా బీఎస్పీ పార్టీ ఇంచార్జి మోహన్
- రియల్ బ్రోకర్లకు పలువురు అధికారుల అండ
- నాలా కన్వెన్షన్ లేకుండా ఒక్కోక్క గుంటగా రిజిస్టేషన్
- అల్లదుర్గం -మెటలకుంట ప్రధాన రహదారి పక్కన అక్రమ లేఅవుట్ లో యెదేచ్చగా క్రయవిక్రయాలు.
- అధికారులను మ్యానేజ్ చేస్తూ చక్రం తిప్పుతున్న ఓ ఔట్ సోర్సింగ్ డేటా ఎంట్రీ ఆపరేటర్
- అక్రమ లేఅవుట్ నిర్వహకులతో అధికారులు చేతులు కలిపరనే ఆరోపణలు






## అధికారుల తీరు పట్ల అసహనం వ్యక్తం:



అక్రమ లేఅవుట్ ఏర్పాటు చేశారని గ్రామ పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ గౌడ్ మరియు మండల పంచాయతీ అధికారి అంజలీదేవి దృష్టికి తీసుకెళ్లిన 3 నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకోవడం మళ్ళీ తిరిగి అధికారులు స్పందించకపోవడం పట్ల

**సంగారెడ్డి జిల్లా బీఎస్పీ పార్టీ ఇంచార్జి మోహన్**

సంగారెడ్డి జిల్లా బీఎస్పీ పార్టీ ఇంఛార్జి పిపడ్ పల్లి మోహన్ అధికారులపై ఫైర్ అయ్యారు.. నోటీసులు ఇచ్చిన తర్వాత డిస్మెంటల్ చేయకుండా అధికారులు ఫోన్ చేసిన అందుబాటులోకి రాకపోవడం కార్యాలయం వెళ్లిన తప్పించుకొని వెళ్లడం పై ఆగ్రహం వ్యక్తంచేశారు.. ఇదే అక్రమ లేఅవుట్ విషయం పై జిల్లా బీఎస్పీ పార్టీ ఇంచార్జి మోహన్ మండల అభివృద్ధి అధికారి షరీఫ్ దృష్టికి తీసుకెళ్లగా డాగ్ లు వేస్తున్నవా బెదిరిస్తున్నవా అని అనడం కరెక్ట్ కాదు అని అగ్రహించారు.. ఇది ప్రభుత్వ ఆదాయానికి మండల పరాజపరిషత్ అధికారులు దగ్గరుండి గండి కొట్టిస్తున్నారు అనడానికి నిదర్శనమో లేక ఇది దేనికి సంకేతమో ప్రజలకు అర్థమవుతుందన్నారు..

**సంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 26(డైలీ రిపోర్ట్) :**

సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలోని నాగ్వార్ గ్రామ శివారులో ఫామ్ ల్యాండ్ దందా యాదేచ్చగా సాగుతోంది. ప్రభుత్వ అదాయానికి గండి పడుతున్నా అధికారులు తూతుమంత్రంగా నోటీసులిచ్చి చేతులు దులుపుకుండటం పై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నాగ్వార్ శివారులోని సర్వే నెంబరు 91 లో పలువురు రియల్ వ్యాపారం కు తెరలేపి అక్రమ లేవుట్ ను ఏర్పాటు చేశారు. చుట్టూ తాత్కాలిక ప్రహరీ నిర్మించి, మెటల్ రోడ్ లు వేసి గేటు నిర్మించి చూపరులను ఆకట్టుకునేలా నాలుగు రాళ్లను పాతి పామ్ ల్యాండ్ గా తీర్చిదిద్దారు. ఇదిలా ఉండగా మండలం లో ప్రధాన రహదారి గా ఉన్న అల్లదుర్గం -మెటల్ కుంట రహదారి పక్కనే ఈ తాతంగామంతా కొనసాగడం నిత్యం ఈ దారి గుండానే అధికారులు ప్రయాణిస్తూ చూస్తూ చూడనట్లు వ్యవహరించడం స్థానికుల్లో చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉంటె ఒక వైపు ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తు ఇంకో వైపు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుంటూ కొన్ని భూముల్లో అక్రమ లేఅవుట్లకు తాను ముందు కూర్చుని ఉచిత సలహాలు ఇస్తూ ఇంకో వైపు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా కొన్ని గ్రామ పంచాయతీలకు డేటా ఎంట్రీ ఆపరేటర్ గా ఉద్యోగం చేస్తూ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి.. రియల్ వ్యాపారం చేస్తూ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఆ ఉద్యోగి, మండల అధికారులను తనవైపు తిప్పుకుంటూ నెల వారిగా మామూళ్లు ఇచ్చి మ్యానేజ్ చేస్తున్నాడని స్థానికుల్లో చర్చనీయాంశమైంది. గతంలో నాగ్వార్ గ్రామంలోని 79 సర్వే నంబర్ లో 4 ఎకరాల 35 గుంటల భూమి విషయంలో డేటా ఎంట్రీ ఆపరేటర్లైన జహీర్, అనిల్ వేరే వ్యక్తి ఆధార్ ను లింక్ చేపించి రైతు బందు ను 5000 చొప్పున పంచుకున్నారని తీవ్ర ఆరోపణలున్నాయి.






భూ పట్టాదారుడు మోహన్ చనిపోయాడని తెలుసుకున్న వీరిద్దరూ వేరేవ్యక్తి ఆధార్ లింక్ చేయడమే కాకుండా లింక్ అయిన వ్యక్తి నకిలీ మరణ ధ్రువపత్రాలతో మరో వ్యక్తికి రిజిస్ట్రేషన్ చేపించిన వారిని విధుల నుండి తొలగించకపోవడం గత ప్రభుత్వంలో కొందరు నేతలను నాయకులను ఆశ్రహించడంతో వారిని మొదటి తప్పుక్రింద అధికారులు వదిలేయడంతో వారికి అడ్డుఅదుపు లేకుండా పోయిందని విమర్శలు వచ్చి పడుతున్నాయి.. ఎప్పటికైనా జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారులు స్పందించి పామ్ ల్యాండ్ ల దందా పై సరైన దర్యాప్తు చేసి బాద్యుల పై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

